క్లుప్తంగా

దీక్షలోకి మంగిరాములు మహరాజ్



నందిపేట్(ఆర్మూర్): నందిపేటలోని కేదారీశ్వర ఆశ్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగి రాములు మహరాజ్ దసరా పర్వదినం శనివారం రోజు దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మహరాజ్‌ను దర్శనం చేసుకున్నారు. 39సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం మంగిరాములు మహరాజ్ దీక్ష చేపడుతారు. 36 రోజుల వరకు దీక్షను కొనసాగిస్తూ కార్తీక పౌర్ణమి రోజు దీక్షను విరమిస్తారు. దీక్ష రోజుల్లో మంగి రాములు మహరాజ్ ఎటువంటి అన్నపానియాలు తీసుకోకుండా దీక్షగదిలో ఉంటారు. ప్రతిరోజు రాత్రి సమయంలో మహరాజ్ దీక్ష గది నుండి బయటకు వచ్చి భక్తులతో శివనామస్మరణ చేయించి తిరిగి దీక్ష గదిలోకి వెళ్లిపోతారు.

సభను జయప్రదం చేయండి



రుద్రూర్: మండల కేంద్రంలో ఈ నెల 16న నిర్వహించనున్న సీపీఎం ఏరియా మహాసభను జయప్రదం చేయాలని పార్టీ కార్యదర్శి నన్నేసాబ్ పిలుపునిచ్చారు. రుద్రూర్‌లో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత మూడేళ్ల కాలంలో పార్టీ చేసిన పోరాటాలు, ఉద్యమాలను సమీక్షించి, భవిష్యత్ పోరాటాలను రూపొందించుకుంటామని తెలిపారు. నాయకులు లక్ష్మణ్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



రుద్రూర్: పోతంగల్ మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఆదివా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నేరోళ్ల వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా మేత్రి సంగయ్య, కార్యదర్శిగా వెంకటి, ఉపాధ్యక్షుడిగా సాయిలు, గణేష్, యాదు, సాయిలు, లాలు, కోశాధికారిగా గంగారాం, ప్రచార కార్యదర్శిగా శ్రీకాంత్, ఎమ్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడుగా హరిదాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు నియోజకవర్గ ఇన్‌చార్జి పోచిరాం వివరించారు.

ఐర్లాండ్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు



వేల్పూర్: ఐర్లాండ్‌లో ఆర్మూర్ డివిజన్‌కు చెందిన ప్రజలు శనివారం బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మను తయారుచేసి పాటలు పాడారు. అనంతరం బతుకమ్మను నిమజ్జనం చేశారు.

బీజాక్షర క్షేత్రంలో దిల్‌రాజు పూజలు



నవీపేట: యంచ శివారులోని గోదావరి నది తీరాన వెలిసిన బీజాక్షర క్షేత్రాన్ని ఆదివారం సినీ నిర్మాత దిల్‌రాజు కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేసి క్షేత్ర వ్యవస్థాపకుడు శ్రీవేద విద్యానందగిరి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. గ్రామస్తుల కోరిక మేరకు జనవరిలో మళ్లీ యంచ పుణ్య క్షేత్రాన్ని సందర్శించి, గ్రా మంలోని ఆలయాలను దర్శించుకుంటానని హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ కొట్టాల లహ రి ప్రవీణ్ దంపతులు, దిల్‌రాజు కుటుంబ స భ్యులను సన్మానించారు.

ఆర్థికసాయం అందజేత

డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్‌కు చెందిన ఐలాపురం సాయన్న ఇటీవల మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబానికి ఆదివారం సాయన్న చిన్ననాటి మిత్రులు రూ.50వేలు నగదును ఆర్థికసాయం అందజేశారు. వాటిని బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. డిపాజిట్ బాండును కుటుంబానికి అందజేశారు.



ఆర్మూర్‌లో దుర్గామాత శోభాయాత్రలో మంగళహారతులతో మహిళలు..



సాలూర మండల కేంద్రంలో..



బాల్కొండలో మాలధారులతో అనిల్, మానాల మోహన్‌రెడ్డి



ఆర్మూర్ పట్టణంలో..

దుర్గమ్మా.. వెళ్లిరావమ్మా..



ఎడపల్లిలో..



తగ్గెల్లిలో శోభాయాత్రలో నృత్యం చేస్తున్న భక్తులు



పోతంగల్‌లో దుర్గామాత శోభాయాత్రలో నృత్యం చేస్తున్న చిన్నారులు



సాలూరలో అమ్మవారి విగ్రహం

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. ఈసందర్భంగా తొమ్మిదిరోజులపాటు భక్తుల పూజలు అందుకున్న అమ్మవారి విగ్రహాలను శోభాయాత్రగా తీసుకెళ్లి స్థానిక చెరువులు, నదులు, కుంటలలో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. పలు మండలాల్లో శనివారం నిమజ్జనం నిర్వహించగా, మరికొన్ని ప్రాంతాల్లో ఆదివారం నిమజ్జనం చేశారు. అంతకుముందు శోభాయాత్రలో అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో అమ్మవారికి వీడ్కోలు పలికారు. డీజేలు, బ్యాండ్‌మేళాల మధ్య చిన్నారులు, మహిళలు, యువతీయువకులు నృత్యాలు, కోలాటాలు ఆడుతూ శోభాయాత్రను కొనసాగించారు. వివిధ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు. బాల్కొండ మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారికి టీఎస్‌ఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్, తెలంగాణ కోపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కమ్మర్‌పల్లిలో..



కాల్‌పూర్‌లో..



కాల్‌పూర్ గ్రామంలో మంగళహారతులతో మహిళలు



కోలాటం ఆడుతున్న చిన్నారులు



ఆలూర్‌లో..



తాడ్‌బిలోలి గ్రామంలో..



కొత్తపల్లిలో..



వర్ని మండల కేంద్రంలో..



బోధన్‌లో పూజలు నిర్వహిస్తున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో





బోధన్ పట్టణంలో కొనసాగుతున్న దుర్గామాత శోభాయాత్ర

అట్టహాసంగా దసరా వేడుకలు



ఎడపల్లిలో రావణ దహనం నిర్వహిస్తున్న ప్రజలు



ఆలూర్‌లో..



ఆర్మూర్‌లో వేడుకలకు తరలివచ్చిన ప్రజలు



భక్తులతో కిటకిటలాడుతున్న బోధన్‌లోని భీమునిగుట్ట ఆలయం.. ఆర్మూర్‌లో మాట్లాడుతున్న రాజేశ్‌రెడ్డి



కొత్తపల్లిలో పూజలు నిర్వహిస్తున్న ప్రశాంత్‌రెడ్డి.. కిసాన్‌నగర్‌లో దసరా వేడుకల్లో ఈరవత్రి అనిల్

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో శనివారం దసరా వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని ప్రజలు నూతన వస్త్రాలను ధరించి, ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో సాయంత్రం గ్రామశివారులోని శమి చెట్టు వద్దకు చేరుకుని, పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు శమి ఆకులు (బంగారం) పంచుతూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు గ్రామాల్లో రావణ దహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్మూర్‌లో నిర్వహించిన దసర వేడుకల్లో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడిరాకేష్‌రెడ్డి, కాంగ్రెస్ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి పాల్గొని, మాట్లాడారు. వేల్పూర్‌లో నిర్వహించిన దసరా వేడుకల్లో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రజలకు ఆయన దసరా శుభాకాంక్షలు తెలిపారు. వేల్పూర్‌లో ఆదివారం ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి క్యాంపు కార్యాలయం వద్ద అలాయ్ బలాయ్ కార్యక్రమం నిర్వహించారు.



వేల్పూర్‌లో నిర్వహించిన అలయ్ బలయ్‌లో పార్టీ నాయకులతో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి



రెంజల్‌లో.. కమ్మర్‌పల్లిలో..



ఆర్మూర్ పట్టణంలో..



రెంజర్లలో శమీపూజ నిర్వహిస్తున్న పండితుడు



బోధన్‌లో శాంతి హోమం నిర్వహిస్తున్న భక్తులు



వన్నెల్(బి)లో..



ఆర్మూర్‌లో రథోత్సవం నిర్వహిస్తున్న ప్రజలు



నందిపేటలో..



బాల్కొండలో వాహన పూజ నిర్వహిస్తున్న జీపీ సిబ్బంది

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	మార్టిన్(తెలుగు)=9.00 3.30 10.10, జిగ్రా(తెలుగు)-12.10, వేట్టయన్(తెలుగు)-6.40
స్క్రీన్-2 –	దేవర పార్ట్-1 (తెలుగు) – 11.15 2.50 6.25 10.00
స్క్రీన్-3 –	వేట్టయన్ (తెలుగు) – 9.40, 4.00, 10.20, మా నాన్న సూపర్ హీరో (తెలుగు) – 1.10, 7.30
స్క్రీన్-4 –	విశ్వం (తెలుగు)- 9.30 12.45 4.00 7.15 10.30

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	విశ్వం(తెలుగు)-10.30 4.25 10.20 దేవర పార్ట్-1 (తెలుగు)- 7.10
స్క్రీన్-2	మా నాన్న సూపర్ హీరో -10.30,4.35 వేట్టయన్(తెలుగు)-1.30 7.30
స్క్రీన్-3	వేట్టయన్ – 10.30,4.20,10.30 మా నాన్న సూపర్‌హీరో – 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	జిగ్రా(తెలుగు)-12.15 దేవర పార్ట్-1(తెలుగు)- 3.35 మా నాన్న సూపర్ హీరో(తెలుగు)-7.10 మార్టిన్(తెలుగు)-10.10
స్క్రీన్-2	విశ్వం(తెలుగు)-12.35 3.50 7.05 10.20
స్క్రీన్-3	వేట్టయన్(తెలుగు)-11.50,8.30,10.00 మార్టిన్(తెలుగు)-3.20
స్క్రీన్ -4	మార్టిన్(తెలుగు)-10.00 మా నాన్న సూపర్ హీరో(తెలుగు)-1.10 జిగ్రా(తెలుగు) -7.20
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	మార్టిన్ (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	77,900	వెండి (కిలో)	93,800
22 క్యారెట్స్	71,872	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

రైతుల సంక్షేమమే ధ్యేయం

ఆర్మూర్‌టౌన్: రాష్ట్రంలోని రైతుల సంక్షమమే ధ్యేయంగా పని చేస్తానని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్ రెడ్డి అన్నారు. పట్టణంలో ఆదివారం అన్నదాతల కిసాన్ మిలాప్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ.. రైతంగా సమస్యల పరిష్కారం కోసమే తాను విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ పదవిని చేపట్టినట్లు తెలిపారు. నిజామాబాద్ డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, నాయకులు పొద్దుటూరి వినయ్‌రెడ్డి, ముత్యాల సునీల్‌రెడ్డి, పల్లె గంగారెడ్డి, మార చంద్రమోహన్, ముస్కు వెంకట్రామ్‌రెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.



సంక్షిప్తం

మల్లేశ్‌కు ఘన నివాళి

రుద్రూర్: కోటగిరిలో ఆదివారం సీపీఐ దివంగత నాయకుడు గుండా మల్లేశ్ వర్ధంతి సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, నాయకులు ఓమయ్య, విఠల్ గౌడ్, నల్ల గంగాధర్, బుడాల రాములు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపన

బాల్కొండ: ముప్కాల్‌లో శనివారం ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాన్ని స్థానిక యువకులు ప్రతిష్ఠించారు. విగ్రహ ప్రతిష్ఠాపనకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి వారు ధన్యవాదాలు తెలిపారు. నాయకుడు సంతోష్, యువకులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

బాల్కొండ: మండలంలోని జలాల్‌పూర్ గ్రామశివారులోగల రంగనాథ ఆలయానికి మేళ తాళంను అదే గ్రామానికి చెందిన ముస్లిం వ్యక్తి నజీర్ విరాళంగా అందించారు. దీంతో శనివారం ఆలయం వద్ద ఆలయ కమటీ సభ్యులు నజీర్‌ను సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.